

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



బుధవారం 17 సెప్టెంబర్ 2025 6 పేజీలు


# చేతిరాతలను చెరిపేసిన డిజిటల్ ఫ్లెక్సీలు




- ఉపాధి కోల్పోయిన చేతిరాత కళాకారులు
- ఫ్లెక్సీలతో పర్యావరణానికి ముప్పు





సూర్య- బిక్కనూర్

ఒకప్పుడు కళాత్మకతకు అద్దం పట్టె రంగులు, కుంచేలు పట్టిన చేతులు ఇప్పుడు టెక్నాలజీ పోటీకి నిలువలేక కుచించుకుపోతున్నాయి. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన సాంకేతిక ఫ్లెక్సీలు, డిజిటల్ ప్రింటర్లు మార్కెట్లోకి రాకముందు చేతి కళా నైపుణ్యంతో ప్రకటనలు, వ్యాపార సముదాయ బోర్డులు, బ్యానర్లు రాసే చేతిరాత కళాకారులు ( పెయింటర్లు) నేడు జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 2లో

## పత్తి కొనుగోలుపై వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

మంగళవారం రోజున ఈనెల 16న జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు 2025-26 మీటింగ్ జరిగినది. దీనికి గాను, సంబంధిత శాఖల వారికి ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ శాఖ వారికి, క్రాప్ బుకింగ్ తొందరగా చేయించాలి. కౌలు రైతులు సంబంధిత AEO తో ఆన్లైన్ ఎంట్రీ చేయుటకు ఆదేశించారు.రవాణా శాఖ రవాణా అంతరాయం కలగకుండా చూడాలి అన్నారు. లీగల్ మెట్రాలజీ శాఖ జిన్నింగ్ మిల్లులో ఉన్న వెబ్రిడ్జిలు, తూనికలు సరిగా ఉన్నాయా లేదా వెరిఫై చేయమన్నారు. ఫైర్ శాఖ ఫైర్ equipments అన్ని తనిఖీలు చేయాలి.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా (మిగతా 2లో)





## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- సాలూర తహశిల్దార్ కార్యాలయం తనిఖీ

సూర్య బోధన్ రూరల్ 2లో



## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ముస్తాబైన కలెక్టరేట్

- తుది ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ

సూర్య ఇందూర్



రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవ వేడుకకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ముస్తాబైంది. తుది ఏర్పాట్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టరేట్ లో నిర్వహించనున్న ఈ వేడుక కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా (మిగతా 2లో)



# చేతిరాతలను చెరిపేసిన డిజిటల్ ఫ్లెక్సీలు

**సూర్య- బిక్కనూర్**

గతంలో రాజకీయ పార్టీల వాల్ పెయింటింగ్ లు, ఎన్నికల ప్రచారానికి పెయింటర్ ల ద్వారా బ్యానర్లను ఉపయోగించేవారు. దీంతో వేలాదిమంది ఎన్నికల సమయంలో ఉపాధి పొందేవారు. ప్రస్తుతం మారిన కాలానికి అనుగుణంగా కళాకారుల గోడ రాతలు కనుమరుగైపోయాయి. మారిన పరిస్థితుల దృశ్య చేతి రాతలు పూర్తిగా యంత్రంలోకి మారిపోయాయి. ప్రస్తుతం తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో డిజిటల్ ఫ్లెక్సీలు అందుబాటులోకి రావడంతో చేతిరాత కళాకారులకు పని లేకుండా పోయింది. గతంలో చేతిరాతతో రాత్రింబగళ్లు కష్టపడ్డ పెయింటర్లకు నుతన సాంకేతికతను నేర్చుకోకపోవడం తోపాటు యంత్రాల కొనుగోలు చేసేంత ఆర్థిక వనరులు లేకపోవడం పెయింటింగ్ కళాకారులకు తీరని కష్టాలను మిగులుస్తోంది. ప్రస్తుతం అతి తక్కువ ధరతో రంగురంగుల డిజిటల్ ఫ్లెక్సీలు అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరూ డిజిటల్ ఫ్లెక్సీలను ప్రతి పనికి ఉపయోగించడం వల్ల ఫ్లెక్సీ తయారీ లలో ఉపయోగించే రసాయనాలు పర్యావరణానికి హాని చేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్న వారిని లెక్కచేయకుండా ప్రతి ఒక్కరూ తమ అవసరాల కోసం డిజిటల్ ఫ్లెక్సీలను ఉపయోగిస్తున్నారు.

**- ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలంటున్న పెయింటర్లు**

ప్రస్తుతం డిజిటల్ ఫ్లెక్సీలు అందుబాటులోకి రావడంతో తమ జీవనం గగనం అయిపోయిందని, డిజిటల్ ఫ్లెక్సీలు, డిజిటల్ పెయింటర్ల రాకతో ఉపాధి కోల్పోయిన పెయింటర్లకు ప్రభుత్వం తరపున ఉండే ప్రకటనలను డిజిటల్ ప్రింటర్లకు కాకుండా పెయింటర్స్ కు అప్పగించాలని చేతిరాత కళాకారులు కోరుతున్నారు. ఆర్థికంగా కృంగిపోతూ తమ కళను, జీవితాన్ని కోల్పోతున్న తమపై ప్రభుత్వం దృష్టి సాధించాలని పెయింటర్లు కోరుతున్నారు. చేతిరాతను నమ్ముకొని జీవనం సాగిస్తున్న కళాకారుల జీవితాలలో వెలుగులు నింపడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. తాము రాసిన చేతి రాతలు చెరిగిపోకుండా ఉంటాయని, సాంకేతికతకు బానిస కాకుండా, కళను బతికించాలంటే పెయింటర్లను ప్రభుత్వం ప్రకటనల ద్వారా లేదంటే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని చేతిరాత కళాకారులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఇందల్వాయి గ్రామ విడిసి పెద్దలు

**సూర్య ఇందూర్**



మొన్న కురిసిన అకాల వర్షం కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పెద్దగచ్చు కలువ ఇందల్వాయి గ్రామంలోని పెద్దగచ్చు కలువ వర్ష ప్రభావానికి పెద్ద మొత్తంలో దెబ్బతిన్న పరిస్థితినీ ఈరోజు ఇందల్వాయ గ్రామ విడిసి సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, ఇందల్వాయి సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సాయందర్ వీరు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే గారిని కలిసి ఇందల్వాయి పెద్దగచ్చు పునర్ నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన నష్టాన్ని అంచన వేసి నివేదికను సమర్పించవలసిందిగా ఇరిగేషన్ అధికారులను కోరిన ఎమ్మెల్యే..

## నిజాంసాగర్ 9 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**- ప్రాజెక్టులోకి 55,850 క్యూసెక్కుల ఇన్ ఫ్లో**

**సూర్య, నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు 9 వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి ఎగువ పరివాహక ప్రాంతంలో నుండి 55 850 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈ ఈ అక్షయ్ తెలిపారు. మంగళవారం సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగుల లకు గాను 1404.76 అడుగుల నీరు నిల్వ ఉందని, టీఎంసీలలో 17.80 టీఎంసీలకు గాను 17. 45 టీఎంసీల నీరు నిలువ ఉందన్నారు. ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పెరుగుతూ ఉండడంతో ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నామన్నారు. ప్రాజెక్ట్ లోకి వరద నీరు పెరిగితే ప్రాజెక్టు మరిన్ని గేట్లు ఎత్తి నీటి విడుదలను దిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత రైతులు, ప్రజలు, పశువుల కాపరులు, మేకలు, గొర్ల కాపరులు మంజీరాలోకి వెళ్ళవద్దని ఆయన సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పెంటకూర్దు క్యాంపు లో కుక్కల వివాదం

**- కుక్కలను చంపిన వ్యక్తులపై కేసు నమోదు....**

**సూర్య బోధన్ రూరల్**

బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంటకూర్దు క్యాంపు గ్రామంలో వందకు పైగా వీధి కుక్కలను చంపారని ఎన్జీవో అదులాపురం గౌతమ్ ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో చనిపోయిన కుక్కలకు పశు వైద్య అధికారులు పంచనామా నిర్వహించారు.



## రోడ్డు వేయాలని ఎమ్మెల్యే కలిసిన అపార్ట్మెంట్ వాసులు

**సూర్య ఇందూర్**



నిజాంబాద్ గుపన్ పల్లి శివారులో గల శతమానం భవతి అపార్ట్మెంట్ సభ్యులు మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కలిసి తమ అపార్ట్మెంట్ ముందు రోడ్డు వేయాలని కోరారు.మొన్న కురిసిన వర్షాల్లో రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యేతో చెప్పారు ఎమ్మెల్యే స్పందించి త్వరలో రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారు. తడకపల్లి శ్రీనివాస్ రెడ్డి తో అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**సూర్య రెంజల్ :**



చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామానికి చెందిన గొల్ల శ్రీనివాస్ అక్క చతుర్భుయా లక్ష్మీబాయి అనే మహిళ ధర్మాబాద్ గ్రామానికి చెందినది ఈనెల 10వ తేదీన శ్రీనివాస్ ఇంటికి రావడం జరిగిందని, ఆరోజు రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని పాము కాటు వేయడంతో చికిత్స కొరకు బోధన్ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా 15వ తేదీన సాయంత్రం సమయంలో మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మీసేవ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ

**- అధిక రుసుములకు పాల్పడితే కఠిన చర్యలు**

**- తహసీల్దార్ గుడిమేల ప్రసాద్**

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో మీసేవ కేంద్రాలను తహసీల్దార్ జి. ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ఐ శరత్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'మీ సేవ' కేంద్రాలలో అధిక రుసుము వసూలు చేస్తున్నారని దృష్టికి వచ్చినందున తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. సిటిజన్ చార్టర్ సరిగ్గా ఉంచాలిని, ఆధార్ కరప్షన్ లకు, మీ సేవ సంబంధిత సర్టిఫికెట్ లకు నిర్దేశిత రుసుము మాత్రమే వసూలు చేయాలని, ప్రతి ట్రాన్సాక్షన్ కు అప్లై చేసిన వ్యక్తికి రిసిప్ట్ పేపర్ కచ్చితంగా అదుగుకున్న వారికి ఇవ్వాలని,మీసేవ కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గుడిమేల ప్రసాద్ కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మూడు మీసేవ కేంద్ర నిర్వాహకులు అధిక వసుళ్లకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. మీసేవ ఎవరికైతే కేటాయించబడిందో వారే మీ సేవను నిర్వహించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నివేదికను పై స్థాయి అధికారులకు పంపిస్తామని తహసీల్దార్ గుడిమేల ప్రసాద్ తెలిపారు.

## పత్తి కొనుగోలు పై వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

అని సూచించారు.పోలీసులు మార్కెట్ యార్డ్ మరియు జిన్నింగ్ మిల్లుల వద్ద భద్రత ఏర్పాటు చేయాలి. లా అండ్ ఆర్డర్ ప్రకారం చూసుకోవాలి అని ఆదేశించారు.%జఙ×% సెంటర్ %ఎవశీ%: ఎలాంటి అవకతవకలు లేకుండా, జిన్నింగ్ మిల్లు వారు , మార్కెటింగ్ డిపార్టుమెంటు వారు కో ఆర్డినేషన్ తో ఉండమన్నారు.జిన్నింగ్ మిల్ ఓనర్స్: మీరు ప్రతీ రైతుకు %ఎఱ%లో సహకరించాలి . రైతులకి ఫెసిలిటీ కల్పించాలి . ఎలాంటి అవకతవకలు రావద్దు అని సూచించారు.మార్కెటింగ్ శాఖ: %ఱమీ , ఖఎ% సెక్రటరీ పత్తి కొనుగోలు కార్యకలాపాలను సమన్వయం చేసి, సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావాలి. అన్నారు. పబ్లిసిటీ గురించి పంచాయితీ లెవెల్ లో, లోకల్ పేపర్ , టీవీ ఛానల్ లో ప్రచారం చేయాలి అని ఆదేశించారు.మరియు రైతుల కి కపాస్ కిసాన్ అప్ ద్వారా రైతులు ఇంట్లో నుండి స్లాట్ బుకింగ్ చేసుకుని %ఎఱ% కి అమ్ముకోవడానికి, సంబంధిత ఏ జిన్నింగ్ మిల్లు లో అమ్ముకోవచ్చు, ఏ టైమ్, ఏ రోజు రావాలి అని తెలుసుకుని సంబంధిత పత్రాలతో రావచ్చు అని ఈ పత్రిక ద్వారా కూడా తెలియజేస్తున్నారు. ఈ అప్ లో అమలులోకి రాగానే ప్రచారం చేయబడును అని కూడా జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**సూర్య బోధన్ రూరల్**

అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట వెంటనే అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సాలూర తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి మండలంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహశీల్దార్ వై.వి.శశిధర్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కోసం ముందస్తుగానే అవసరమైన జాబితాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ముస్తాబైన కలెక్టరేట్

(మొదటి పేజీ తరువాయి)

విచ్చేసి, ఉదయం 10.00 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టర్, సీ.పీ ప్రజాపాలన దినోత్సవ తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వేదిక, ఆహూతులకు సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## నేడే తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో బుధవారం రోజున 17న తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన% దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించమంటే అక్రమ అరెస్టుల ?

**- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ - ప్రజా పాలన అంటే..? నిర్బంధాలా ?**

**- అరెస్టులకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం...**

**సూర్య ఇందూర్**

సిఐటియు ఆధ్వర్యంలో నిన్న జరిగిన అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చెయ్యనీయకుండా పోలీసులు దిష్టిబొమ్మను లాక్కోవడానికి ప్రయత్నించారు.సిఐటియు నాయకులకు వారికి తోపులాట జరిగింది. సగం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడి సమస్యలను చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పి పి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఇంటి వద్ద సమస్యలను చెప్పుకోవడానికి వెళ్లామని అనుకుంటే. అర్ధరాత్రి నుండి మహిళలు అని చూడకుండా అరెస్టులు చేసి మండలాలలో పోలీస్‌స్టేషన్లో నిర్బంధించారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేస్తాం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే అంగన్వాడీలకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పారు ఎన్నికల హామీని ఇప్పటివరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు,



కార్యకర్తలు కొద్దిరోజులుగా ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడిలకు అప్పగించాలని పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు, మహిళా ఉద్యోగులు తామ గోడు వెళ్లబోసుకున్న పెడచెవిన పెడుతుందన్నారు, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయమన్నారు, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు, ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలన్నారు, విద్యా బోధనా బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలన్నారు, ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదని ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయన్నారు, ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక ,శారీరక ఎదుగుదల లో కీలకపాత్ర పోషిస్తున్న ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయన్నారు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కావలసింది విద్య ఒకటే కాదని విద్య కంటే పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైందన్నారు, 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ ఏర్పడిందన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంతో శారీరక, మానసిక ఎదుగుదల అభివృద్ధి జరగకపోతే జీవితాంతం అంగవైకల్యంతో పిల్లలు బాధపడవలసి వస్తుందన్నారు, ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయంతో భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నయన్నారు, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు బోధించే బాధ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, అబ్దుల్ ముజీబ్ కృష్ణ విట్టల్ మల్లేష్ శంకర్ ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్ అలీ మొహమ్మద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

**సూర్య- నవీపేట్**



నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని తాజా, మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ మంగళవారం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, రత్నం మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో పాఠశాల ఆవరణలో గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాళేశ్వర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజులలో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మగ్గారి నర్సింగ్ రావు, వివేకానంద యూత్ సభ్యులు శేఖర్, మహేష్, రాజేశ్వర్, మహి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధ్యత కుటుంబాలను మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు.గోపాల్పేట్ గ్రామానికి చెందిన రాజంపేట పోచయ్య, ఇటీవల మృతి చెంద దంతో వారి కుటుంబాన్ని,రాజంపేట యాదగిరి కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్కి గురై చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించి ఆర్థిక సాహా యం అందజేశారు.వెంకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుభాకర్ రెడ్డి తల్లి,జలాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు వెళ్లి పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమాలలో మండల బిఆర్ఎస్ నాయకులు గుర్రాల సిద్దయ్య,వంశీకృష్ణ గౌడ్, మంగలి యాదగిరి,సంతోష్ గౌడ్, వెంకటరెడ్డి,హనుమంత్ రెడ్డి,కాంత్ రెడ్డి,మోతె శ్రీనివాస్,ఫరీద్,లక్ష్మీకాంతం తదితరులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టులపై కేసులంటే.... పత్రికా స్వేచ్ఛను కాలరాయడమే

**-టీఎస్ఎస్ డబ్ల్యూజేపి రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న**

**సూర్య బోధన్**



తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమంటే పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాక మునుపు జర్నలిస్ట్లకు చాలా ప్రాముఖ్యత ఉండేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్ట్‌లపై ప్రభు త్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కాంగ్రె స్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి జర్నలిస్ట్‌లకు అన్యాయం చేస్తోం దని అన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివ రావుపై అక్రమ కేసులు నమోదు చేసినందుకు తమ అసోసియేషన్ తర పున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరా లోచన చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన..

**సూర్య- నవీపేట్**



విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో మంగళవారం హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ కొరకు ఈనెల 1న నోటిఫికేషన్ విడుదల చేయగా 02 నుండి 04 వరకు నామినేషన్లను స్వీకరించారు. హెడ్ బాయ్ కి 4, హెడ్ గర్ల్ కు 6 నామినేషన్ లు వచ్చాయి. అభ్యర్థుల అన్ని పత్రాలు సక్రమంగా ఉండి తిరస్కరణకు గురికాకపోవడంతో అందరూ పోటీలో నిలిచారని ఎన్నికల అధికారిని ఆయేషా తెలిపారు. గత 10 నుంచి 12 మధ్యాహ్నం వరకు ప్రచారానికి సమయం ఇవ్వగా ప్రశాంతంగా ప్రచారాన్ని నిర్వహించి ముగించారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలైన ఓటింగ్ సాయంత్రం 4:30 కి ప్రశాంతంగా ముగియడంతో ఫలితాలను బుధవారం వెల్లడిస్తామని ఎన్నికల అధికారిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని, ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించి. కళాశాలలో ఎన్నికలు నిర్వహించామని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందం, ఎన్ సి సి విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంచర్ లో షెడ్డు నిర్మాణాన్ని తొలగించిన సిబ్బంది

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న ఓ వెంచర్ లో గ్రామ పంచాయతీకి సంబంధించిన 10 శాతం భూమి లో నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డు నిర్మించారని ప్రజా వాణిలో పట్టణానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేయగా జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వెంచర్ స్థలంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న షెడ్డును గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టాలని, ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలని వివరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యనిర్వాహాధికారి మహేష్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## పోరాటాలతో సంస్థానం విలీనం

**సూర్య మోపాల్**

భారత కమ్యూనిస్ట్ పార్టీ పోరాటంతోనే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని సీపీఐ రాష్ట్ర నాయకుడు కంజర భూమయ్య అన్నారు. మోపాల్ మండలంలోని సిర్పూర్ లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడానికి ఎర్ర జెండా పార్టీలు ఒకటి కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజేశ్వర్, గంగాధర్, సాయిలు, సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రం లో టి ఎస్ ఎన్ ఆర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సెప్టెంబర్ 5 2025 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని. బీబీపేట్ మండలంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ను ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ఎంఈఓ అశోక్ చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గాండ్ల పవన్ ఎన్నిక

**సూర్య,బీర్కూర్**



కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గాండ్ల పవన్ ఎన్నికైనట్లు ఇండియన్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రకటించింది. కోఆర్డినేటర్ గా ఎన్నికైనటువంటి పవన్ మాట్లాడుతూ నన్ను నమ్మి బాధ్యతలు అప్పగించినందుకు మా అభిమాన నాయకుడు భాస్కర్ రెడ్డి కి ఋణపడి ఉంటానని పార్టీని సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తానని, రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేస్తానని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ డ్రెస్ విరాళం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈనెల 17వ తేదీన మండల స్థాయి క్రీడా పోటీలు ఉన్నందున వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థు లకు 20 వేల రూపాయల విలువైన మార్చ్ ఫాస్ట్ డ్రెస్సులు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విరాళంగా ఇచ్చిన వాకర్స్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధ్యతాయుతంగా పని చేస్తేనే మంచి ఫలితాలు

**- కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ల సమావేశం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ శ్రీ వినయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమీక్షా సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ లు బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుండే ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా విద్యా బోధనపై దృష్టి సారించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శ్రీ వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది.జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం



ఫలితాల పై సమీక్ష నిర్వహించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్దంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి అన్నారు. ప్రతి కళాశాలలో వారము వారీగా స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ఫ్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఇంకా విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి తమ సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి స్పష్టం చేశారు.

# టీఎన్జీవోస్ తెలంగాణ నాన్ గెజిటెడ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మంగళవారం రోజున తెలంగాణ సహకార నాన్ గజిటెడ్ కామారెడ్డి జిల్లా ఉద్యోగుల ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికలు శ్రీధర్ గౌడ్, అధ్యక్షులు తెలంగాణ సహకార నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, హైదరాబాద్ గారి అధ్యక్షతన జరిగాయి. ఈ ఎన్నికల కార్యక్రమానికి ఈ దిగువ తెలిపిన వారు హాజరైనారు. రాజకుమారి, మహిళా సెక్రెటరి, తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, హైదరాబాద్ .యన్.వెంకట్ రెడ్డి, అధ్యక్షులు, తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, కామారెడ్డి జిల్లా .యం. చక్రధర్, అసోషియేట్ అధ్యక్షులు, తెలంగాణ



నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, కామారెడ్డి జిల్లా యం.దేవరాజు, కోశాది. కారి, తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, కామారెడ్డి జిల్లా రామగౌడ్, అధ్యక్షులు, తెలంగాణ సహకార నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం, మెదక్ జిల్లాలోఈ రోజు జరిగిన ఎన్నికలలో ఈ దిగువ తెలిపినవారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.జి.నర్సింలు - అధ్యక్షులు సి.హెచ్.లక్ష్మీనారాయణ - అసోషియేట్ అధ్యక్షులు పి.కరుణాకర్ రెడ్డి - ఉపాధ్యక్షులు-Iఅబ్దుల్ అలీం - ఉపాధ్యక్షులు-II డి.సాయినాథ్ - ఉపాధ్యక్షులు-III సయ్యద్ మసియోద్దిన్ - కార్యదర్శి .సి.హెచ్. రాధిక - జాయింట్ సెక్రెటరి-I డి.విశ్వనాథ్ - జాయింట్ సెక్రెటరి-II ఇ.సృజన్ గౌడ్ - కోశాధికారి .కె.సురేష్ - ఆర్గనైజింగ్ సెక్రెటరి యన్.విష్ణు - పబ్లిసిటి సెక్రెటరి పి.మమత - ఇ.సి. మెంబరు - I.ఇ.విజయలక్ష్మి - ఇ.సి. మెంబరు - II .యస్.రమాదేవి - ఇ.సి. మెంబరు - III

# భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**- ప్రతి రక్తదాతకు హెల్మెట్ బహుమతి**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా జీవన జ్యోతి సేవా సంఘం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి బ్లడ్ సెంటర్ (కావేరి హెూటల్ పక్కన)లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,రక్త దానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ప్రాణదా తలుగా నిలవాలని ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని హెల్మెట్ ను ప్రతి ఒక్కరు ధరించాలని ఉద్దేశంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని వారి అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి విచ్చేసి రక్తదానం చేయాలని అన్నారు.నేటి నుండి మండల స్థాయి క్రీడలు ప్రారంభం సూర్య వేల్పూర్ వేల్పూర్ మండల కేంద్రంలోని మండల స్థాయి క్రీడా పోటీలు నేటి నుండి ప్రారంభమవు తాయని ఎంఈఓ రేణుక తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.




# గర్భగుడిలో తడి గుడ్డలతో ప్రమాణం చేస్తా

**- గుడి డబ్బులు వడ్డీతో సహా చెల్లిస్తా...- అసత్య ప్రచారాలపై మండిపడ్డ మాజీ జెడ్పీటిసి ద్రోణవల్లి సతీష్**

**సూర్య బీర్కూర్**

తనపై వచ్చిన అసత్య ఆరోపణలకు గర్భగుడిలో తడిగుడ్డలతో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు కూడా సిద్ధంగా ఉన్నారా అంటూ బీర్కూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్ సవాల్ విసిరారు. ఆలయ ధర్మకర్త ఆదేశాల మేరకు తీసుకున్న గుడి డబ్బులను వడ్డీతో సహా పూర్తిగా చెల్లిస్తాను అని ద్రోణవల్లి సతీష్ మంగళవారం పేర్కొన్నారు. బీర్కూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు.తెలంగాణ తిరుమలదేవస్థానానికి



చెందిన రూ.25 లక్షల నిధులను వడ్డీతో సహా చెల్లించేం దుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, తనకు రావాల్సిన రూ.1.80కోట్ల బిల్లులను కావాలని అడ్డుకుంటు న్నారని ఆరోపించారు.2023లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వడ్డీ కింద రూ. 30 లక్షలు తీసుకున్నానని, అందులో రూ. 5 లక్షలు ఇప్పటికే చెల్లించానని తెలిపారు. గుడి డబ్బులను కాజేశానని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నాకు రావాల్సిన రూ. 1.10 కోట్లు డబుల్ బెడ్ రూమ్ బిల్లులు, రూ. 70 లక్షల ఎస్డీఎఫ్ నిధులు విడుదల కావడం లేదు. బిల్లులు ఆపకుండా వెంటనే ఇవ్వాలి.నేను గర్భగుడిలో తడి గుడ్డలతో ప్రమాణం చేసి నా నిజాయితీని నిరూపిస్తాను అని ఆయన సవాల్ విసిరారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి స్వరూప శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంజవ్వ లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి లక్ష్మీ అంజయ్య, మారుతి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లలోఖాళీ సీట్ల భర్తీ

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ.టి.ఐ., లలో వివిధ రకాల ట్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా ఈనెల 15వ తేదీ నుండి నుండి 30. వరకు మధ్యాహ్నం 01:00 గంట వరకు తీసుకోబడతాయని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ బిచ్కుంద ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను అభ్యర్థులు ఎస్. ఎస్. సి పాసై ఉండాలని ఆసక్తిగా / ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. వారు నేరుగా హాజరు అయి సీటు పొందవచ్చు అని అన్నారు. 01, 02 మరియు 03 దశలో ఏ.టి.సి. / ఐ.టి.ఐ., లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని సీటు పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐ.టి.ఐ., ఏ.టీ.సీ. కి వెళ్లి నేరుగా ప్రవేశం పొందవచ్చు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మరల ఫ్రెష్ గా అప్లికేషన్ చేసుకోనవసరం లేదని అన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. ఒకవేళ మీకు ఇంటర్నెట్ సెంటర్స్ అందుబాటులో లేనియెడల మీయొక్క ఒరిజినల్స్ ధూపత్రాలు (ఎస్ఎస్సి మేము, క్యాస్ట్, బోనఫైడ్స్, టిసి మరియు ఫొటోస్ తీసుకొని వచ్చినచో ఐటిఐ లోనే అప్లై చేయడం జరుగుతుంది అని అన్నారు. ఆన్లైన్ దరఖాస్తులకు అధికారిక వెబ్సైట్ http://iti.telangana.gov.in ఫోన్ నెంబర్లు 8500463363 / 9989946678 సంప్రదించగలరు.

# ఓజోన్ పరిరక్షణపై అవగాహన సదస్సు

**సూర్య నసురుల్లాబాద్.**



బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళ వారం ఓజోన్ పరిరక్షదినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.గం గాధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు.ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించి,భూమిపై జీవావరణస మతుల్యత నుకాపాడడంలో దాని పాత్రను విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఓజోన్ పరిరక్షణ అందరి ధ్యేయమై ఉండాలని, ప్రతి విద్యార్థి ఒక మొక్కనునాటి దాన్ని సంరక్షించ డం ద్వారా పర్యావరణ పరిరక్షణ కు తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో మోహన్ రావు, చిరంజీవి, సి.హెచ్. భగవాన్ రెడ్డి, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడమండలం మొగులాని పల్లి గ్రామంలో మంగళ వారం 7 హిల్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.వర్షాకాలంలో వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్న నేపథ్యం లో,గ్రామస్తులకు వైద్యసేవలు అందిం చాలనే లక్ష్యంతో శిబిరాన్నిఏర్పాటు చేసినట్లు హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.శిబిరాన్ని సందర్శిం చిన మేనేజ్మెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ,వర్షాకాలంలో ప్రధానంగా వైరల్ ఫీవర్,జలుబు, దగ్గువంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపి స్తున్నాయని,గ్రామాలు మరియు తాండాల్లో నివసించే ప్రజలు వీటి ప్రభావానికి గురవుతున్నారని పేర్కొన్నారు.గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని,ఉచితంగా మందులు పంపిణీ చేసి,ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నవారికి శిబిరం లోనే చికిత్స అందజేస్తామని,అవసరమైన వారికి వైద్య సలహాలు, పరీక్షలు,మందులు ఉచితంగా అందిస్తున్నా మనితెలిపా రు.శిబిరానికి గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై సేవలనువినియోగించుకున్నారు. వైద్య సేవలతో పాటు శుభ్రత, తాగునీటి భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల హాస్పిటల్ యొక్క నిబద్ధత ను వివరించి, ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులోమరింతవిస్తృతం గాచేపడతా మన్నారు. వర్షాకాల వ్యాధులప్రభావాన్ని తగ్గించేందుకు గ్రామస్థులు కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు .కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన పొందింది.ఆరోగ్య సేవలు అందిం చేందుకు ముందడుగు వేసిన 7 హిల్స్ మల్టీ స్పెషాలిటీ సిబ్బందిని ప్రజలు అభినందించారు.

# తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం మరువలేనిది....

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్యాలయం ముందు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు. పనిహారం రంగాచారి విగ్రహానికి ఘన నివాళులర్పించిన. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు. ఈ సందర్భ ంగా తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సందర్భ ంగా కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సా యుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారిక ంగా నిర్వహించాలని ఆమె అన్నారు 4000 మంది తమ ప్రాణాలను అర్పించారని. లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని అట్లాగే కౌలు రైతులు తాము సాగు చేసుకుం టున్న భూములపై హక్కుదారులుగా గుర్తించ




బద్దారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని . కమ్యూనిస్టుల పోరాట ఫలిత ంగా వెట్టిచాకిరి రద్దు భూ సంస్కరణ చట్టాలను నిజం రాజును ఓడించిన చరిత్ర కమ్యూనిస్టుల దని ఆమె అన్నారు నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బిజెపి పాత్ర ఎలాంటి లేదని పైగా పోరాటాన్ని హిందూ ముస్లిం. మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వ ము చేస్తుందని ఆమె అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారసులు కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారిని అలాంటి వారసు లు కమ్యూనిస్టులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవా లను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ గారు సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి గారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి దేవయ్య ఈశ్వర్ బాల్రాజ్. సాయ గౌడ్ హనుమాన్లు. సాయిలు రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ రాజశేఖర్ సంపత్ రాములు. వెంకట్ గౌడ్ ఈ కార్యక్రమ ంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో ఉన్నత స్థాయికి రావాలి

**-జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇటీవల నిర్మల్‌లో పట్టణములో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్‌షిప్ పోటీలలో కామారెడ్డి జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసి యేషన్ విద్యార్థినీ విద్యార్థినిలు (కేజీబీవీ విద్యార్థులు )పలు విభాగాలలో 12 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 4 బ్రాంజ్ మెడల్స్ ను మొత్తము 19 మెడల్స్ పథకాలు సాధించి రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ ట్రోఫీని మొదటి సారిగా కామారెడ్డి జిల్లాకు సాధించి నేషనల్ లెవెల్ కాంపిటీషన్స్ కి ఎన్నికైన సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విజేతలను సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి రాష్ట్రస్థాయి నుండి నేషనల్ స్థాయి కాంపిటీషన్స్ లో కూడా ఇదేవిధంగా పట్టుదలతో



శ్రమించి పథకాలు సాధించాలని ఆకాంక్షించినారు... వివరాలు సబ్ జూనియర్ విభాగం- జోష్ణ-సునీత రిధమిక్ పెయిర్‌లో గోల్డ్ మెడల్ బి.నికిత ఆర్టిస్టిక్ సింగిల్ సబ్ జూనియర్ గర్ల్స్‌లో సిల్వర్ మెడల్ - కవిత లెగ్ బ్యాలెన్సింగ్‌లో సిల్వర్ మెడల్ - సింధుజా హ్యాండ్ బ్యాలెన్సింగ్‌లో గోల్డ్ మెడల్ - విగ్నేశ్వరి సుపైన్ ఇండివిడ్యువల్‌లో గోల్డ్ మెడల్ సిరిశా-వైష్ణవి ఆర్టిస్టిక్ పెయిర్‌లో సిల్వర్ మెడల్ - అంజలి ట్రెడిషనల్ విభాగంలో ఐదవ స్థానం - విఘ్నేష్ సబ్ జూనియర్ బాయ్స్ సుపైన్‌లో 1బ్రాంజ్ జూనియర్ విభాగంలో విజయాలు సహస్ర-సరస్వతి రిధమిక్ పెయిర్‌లో ప్రథమ స్థానం సహస్ర ట్విస్టింగ్ బాడీలో గోల్డ్, లెగ్ బ్యాలెన్సింగ్‌లో గోల్డ్, సరస్వతి బ్యాక్ బెండిం గ్‌లో గోల్డ్, ఆర్టిస్టిక్ సింగిల్‌లో బ్రాంజ్ - స్రవంతి-శైలిశ్రీ ఆర్టిస్టిక్ పెయిర్‌లో గోల్డ్ - శ్రావంతి హ్యాండ్ బ్యాలెన్సింగ్‌లో గోల్డ్ కృప సుపైన్ ఇండివిడ్యువల్ విభాగంలో గోల్డ్ హరిణి ట్విస్టింగ్ బాడీ విభాగంలో బ్రాంజ్ మెడల్. నవదీప్ కు జూనియర్ బాలుర విభాగంలో బ్యాక్ బెండింగ్ లో 1గోల్డ్, హ్యాండ్ బ్యాలెన్స్ లో 1గోల్డ్, ఆర్టిస్టిక్ సింగల్ లో 1బ్రాంజ్, అన్ని కలిపి 12గోల్డ్ 3సిల్వర్ 4బ్రాంజ్ మొత్తము 19 మెడల్స్ సాధించినారు. ఈ కార్యక్రమంలో DYSO రంగా వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అధ్యక్షులు యోగ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘు కుమార్,GCEO సుకన్య , కోచ్ లు గోమతి, లలిత,భరత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యానికి కేంద్రం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం

**-నేటి నుండి మహిళలకు 15 రోజులు స్పెషల్ డ్రైవ్ వైద్య సేవలు ప్రారంభం - వైద్యాధికారి రాంబాయి**

**సూర్య,లింగంపేట్-1**

మహిళలలు ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సరికొత్తకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లింగంపేట్ వైద్యాధికారి రాంబాయి తెలిపారు. లింగంపేట్ మండలంలో నేటి నుండి వైద్య సేవ అందించనున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు బాగుంటేనే దేశం బాగుంటదని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 15 రోజులపాటు మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య మహిళ ఎన్సిడి సెంటర్లు,క్యాన్సర్ డే కేర్ సెంటర్ లతో పాటు



కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతి ఏడాది సెప్టెంబర్ లో నిర్వహించే,పోషణమా' కార్యక్రమం కొనసాగనుందన్నారు.లింగంపేట్ ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులు రమాదేవి మండల ప్రజలకు వైద్యం అందించనున్నారని అన్నారు.బీపి,షుగర్,క్యాన్సర్ లాంటి పలు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వెంటనే తగిన చికిత్సలు చేసి మందులు అందిస్తామన్నారు. మండలంలోని పల్లె దవాకానాలు ఉన్న పోల్కంపేట్,పోతాయి పల్లి,మోతె,బాణపూర్, భవానిపేట్,ముంబాజీపేట్,గ్రామాల్లో వైద్య సేవ అందిస్తామన్నారు.15 రోజులు పాటు పలు రోగాలకు సంబంధించిన స్పెషలిస్టులు లింగం పేట్ ఆరోగ్య కేంద్రానికి మాత్రమే వస్తారని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం ఆమె లింగంపేట్ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,సూపర్వైజర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎల్లారెడ్డి లో, రక్తదాన శిబిరం

**సూర్య ఎల్లారెడ్డి**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ విమోచన దినోత్సవం భారతదేశ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు, నీలం చినరాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నట్లు మండల భారతీయ జనతా పార్టీ, అధ్యక్షులు,నరసింహులు తెలిపారు. అధిక సంఖ్యలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

# ఓజోన్ పొర రక్షణ - అందరికి సంరక్షణ

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




సమస్త మానవాళికి ప్రమాద కరమైన అతినీలలోహిత కిరణాల నుంచి ఓజోన్ పొర కంటికి రెప్పలా కాపలా కాస్తుందని ప్రభు త్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డి ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ ప్రపంచ ఓజోన్ దినోత్సవం నాడు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రపం చ ఓజోన్ పొర దినోత్సవాన్ని వృక్ష, అటవీ శాస్త్రం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ సవాళ్లను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు భూమిపై జీవితాన్ని రక్షించడానికి ప్రపంచ సహకారాన్ని అభివృద్ధి చేయాలని, పంచభూతాల పరిరక్షించటం అవసరమని అన్నారు.ప్రపంచ ఓజోన్ దినోత్సవం సంద ర్భంగా ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ డిగ్రీ కళాశాల లో ఓజోన్ పొర పై విద్యా ర్థులకు ఉపన్యాసపోటీలను నిర్వహించారు. ఉపన్యాస పోటీల్లో పాల్గొని విద్యార్థులు ఓజోన్ పొర ప్రాముఖ్యత, భూమిపై జీవరాశిని కిరణాల నుండి రక్షించడంలో దాని పాత్ర, కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ కె. కిష్టయ్య,డా. టి.దినకర్, డా.యు .స్వాతి, డా.జె.శ్రీలత, వెన్నెల,రమణ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో ఒకరికి గాయాలు..

**సూర్య- నవీపేట్**



కారు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై తిరుపతి మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. నాగేపూర్ గ్రామానికి చెందిన తోకల గంగాధర్ అదే గ్రామానికి చెందిన బిల్ల జగదీష్, శ్రీ లక్ష్మి నరసింహ రైస్ మిల్లులో రాత్రి సమయాన సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తాడు. మంగళవారం ఉదయం విధులు ముగించుకొని నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా నవీపేట్ వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో గంగాధర్ తలకు తీవ్ర గాయాలయ్యాయని. జిల్లా కేంద్రంలో గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని ఎస్సై తెలిపారు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని అన్నారు.

# రైతు సమస్యలపై నిరంతరం పోరాటం

**సూర్య- బిక్కనూర్**

రైతు సమస్యల పరిష్కారం కోసం భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సంఘ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండలంలోని తిప్పాపూర్ రైతు వేదికలో మండల భారతీయ కిసాన్ సంఘ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విట్టల్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, ఎరువుల కొరతను తీర్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇప్పించే విధంగా సంఘం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, అంజన్న, భైరవరెడ్డి, మండల అధ్యక్షుడు నాగాల్తి మల్లేష్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు,సభ్యులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పీఎం ఆవాస్ యోజన లబ్ధిదారుల సర్వే

**- ఎంపీడీవో అతినారపు ప్రకాష్**

**సూర్య,ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలో ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా లబ్ధిదారుల సర్వే నిర్వహిస్తున్నారు. పథకానికి అర్హత సాధించిన గ్రామీణ కుటుంబాలకు గృహనిర్మాణానికి సాయం చేస్తామని ఎంపీడీవో అతినారపు ప్రకాశ్ పేర్కొన్నారు.మండలంలోని సోమార్పేట్ గ్రామం లో మంగళవారం లబ్ధిదారుల సర్వే నిర్వహించారు. గ్రామీణ లబ్ధిదారులకు కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అయితే పట్టణ ప్రాంతాలకు 2022లో ముగిసిన పథకం గడువును డిసెంబర్ 2025 వరకు పొడిగించారు. ఇళ్లను పూర్తి చేయడానికి, అవగాహన పెంచడానికి, పథకం అమలును వేగవంతం చేయడానికి అంగీకార%శీ% 2025 పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# నేడు వేల్పూర్ కు ఎమ్మెల్యే రాక

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రానికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వస్తున్నట్లుగా బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా వేల్పూర్ మండల కేంద్రంలో జరగబోయే మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు.

